దళితులు, మైనార్టీలపై దాడులే బీజేపీ సంస్కృతి

పేట్రేగుతున్న సంఘ్‌పరివార్ శక్తులు

- నేరస్తులకు అండగా అధికార యంత్రాంగం, న్యాయవ్యవస్థ, పోలీసులు
- ప్రాంతీయ పార్టీల మెతక వైఖరితో తీవ్ర నష్టం
- అకృత్యాలను ఐక్యంగా తిప్పికొట్టాలి : ఎస్వీకే వెబినార్‌లో బివి రాఘవులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా దళితులు, మైనార్టీలు, మహిళలపై దాడులు, లైంగికదాడులు, అన్యాయాలు పెరిగిపోతున్నాయని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండడంతో దేశవ్యాప్తంగా ఈ ప్రభావం ఉందని చెప్పారు. ప్రశ్నించే గొంతులను నొక్కేయడం, ఉద్యమాలను అణచివేయడం, ప్రజాస్వామిక విలువలను కాలరాయడం, హిందూత్వ రాజ్యాన్ని స్థాపించడం, దళితులు, మైనార్టీలపై దాడులు చేయడమే బీజేపీ సంస్కృతిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బీజేపీ రాష్ట్రాల్లో దళితులపై ఎడతెగని అకృత్యాలు-కారణాలు' అనే అంశంపై సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గురువారం వెబినార్ జరిగింది. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ ఈ అకృత్యాలు, అన్యాయాలు, లైంగికదాడులు జరుగుతున్నాయని అన్నారు. దాడులు చేసిన వారిని ప్రభుత్వాలు కాపాడుతున్నాయని చెప్పారు. అధికార యంత్రాంగం, న్యాయవ్యవస్థ, పోలీసులు నేరస్తులకు అండగా నిలబడుతున్నారని వివరించారు. దీంతో దేశవ్యాప్తంగా సంఘ్‌పరివార్ శక్తులు పేట్రేగిపోతున్నాయని విమర్శించారు. 1991లో బాబ్రీ మసీదును కూల్చి మతకల్లోలాలు సృష్టించి మతోన్మాద శక్తిగా ఎదిగిందని చెప్పారు. 2000లో గుజరాత్‌లో మోడీ మైనార్టీలపై మారణకాండ జరిపి క్రూరంగా వ్యవహరించారని విమర్శించారు. దీంతో హిందూత్వ శక్తులు దేశంలో వేగంగా పెరిగి ఇప్పుడు సంపూర్ణంగా అధికారంలోకి వచ్చిందని అన్నారు. కార్పొరేట్ శక్తుల ఆర్థిక సహకారంతో మరింత దూకుడు పెంచారని వ్యాఖ్యానించారు. అగ్రకుల దురహంకారాన్ని గ్రామీణ ప్రాంతాలకూ విస్తరింపచేశారని చెప్పారు. స్వార్థం, భయం, భక్తితో బీజేపీ సర్కారుకు ప్రాంతీయ పార్టీలు సలాం కొట్టి పబ్బం గడుపుతున్నాయని అన్నారు. కేంద్రం పెత్తనానికి వ్యతిరేకంగా, హక్కుల కోసం ఉద్యమించిన ప్రాంతీయ పార్టీలు, ఇప్పుడు సయోధ్యతో మెతక వైఖరి అవలంబిస్తున్నాయని విమర్శించారు. లౌకిక పార్టీల పేరుతో అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లోనూ దళితులు, మైనార్టీలు, మహిళలపై దాడులు, అకృత్యాలు, లైంగికదాడులు జరుగుతున్నాయని అన్నారు. వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెప్పారు. సీబీఐ, ఈడీ పేరుతో జైలు లేదంటే కేసులు పెడతారన్న భయంతో ప్రాంతీయ పార్టీలు అణిగిమణిగి ఉంటున్నాయనీ, నిధుల కోసమని చెప్పినా అవి రావడం లేదని వివరించారు. ప్రాంతీయ పార్టీల రాజీ వైఖరి మతోన్మాద శక్తులకు, అగ్రకుల దురహంకారులకు ధైర్యం వస్తున్నదని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జోతిబాపూలే వంటి వ్యక్తుల పోరాటాల వల్ల దళితులు, మైనార్టీలు, మహిళలకు కొన్ని హక్కులు వచ్చాయని చెప్పారు. అవి మతోన్మాద శక్తులకు ఆటంకంగా ఉన్నాయన్నారు. రిజర్వేషన్లు, మహిళలకు ఆస్తిహక్కు మనువాద సంస్కృతిని బలహీనం చేస్తున్నాయని అన్నారు. రిజర్వేషన్లపై దాడి జరుగుతున్నదని చెప్పారు. రిజర్వేషన్లను సమీక్షించాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యానించడం ఇందుకు నిదర్శనమని వివరించారు. హిందూత్వ రాజ్యాన్ని స్థాపించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని చెప్పారు. ఒకేమతం, ఒకే సంస్కృతి, ఒకే జాతీయత అన్న నినాదాలను ఆర్ఎస్ఎస్ ఇస్తున్నదని గుర్తు చేశారు. హిందూత్వ రాజ్యాన్ని స్థాపించాలన్న సంఘ్‌పరివార్‌శక్తులకు చోటులేకుండా చేసేందుకు దళితులు, మైనార్టీలు, మహిళలు, అసమానతలకు గురయ్యేవారు ఆలోచించాలనీ, ఏకంకావాలని పిలుపునిచ్చారు. దాడులు, లైంగికదాడులు, అకృత్యాలను నిరోధించాలని కోరారు. ఉనా ఉదంతం, హత్రాస్ ఘటన, భీమాకోరేగావ్ వంటి సంఘటనలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే జరిగాయని గుర్తు చేశారు. పోలీసు యంత్రాంగం అధికార పార్టీకి సహకరిస్తున్నదని విమర్శించారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని బలహీనం చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు చెప్పిందన్నారు. పారిశుధ్య కార్మికులు ఆధ్యాత్మిక భావనతోనే ఆ పని చేస్తున్నారని సాక్షాత్తూ ప్రధాని మోడీ వ్యాఖ్యానించడం సిగ్గుచేటని విమర్శించారు. ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకం, కుల వ్యవస్థకు అనుకూలం అన్న భావనను కలిగించి అంబేద్కర్ హిందూత్వ వాదిగా మార్చేందుకు బీజేపీ వక్రీకరించి కుట్ర చేస్తున్నదని చెప్పారు. సామాజికంగానే కాకుండా ఆర్థికరంగంలోనూ దళితులు, మైనార్టీల పట్ల వివక్ష కొనసాగుతున్నదని వివరించారు. సంక్షేమ పథకాలు, ఉపాధి హామీ చట్టానికి నిధుల్లో కోత విధించడమే ఇందుకు తార్కాణమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలతోపాటు విద్యావైద్య రంగాలను ధ్వంసం చేసిందన్నారు. ఇక రిజర్వేషన్ల ప్రయోజనమేంటని ప్రశ్నించారు. ఉన్న రిజర్వేషన్లను కాపాడుకోవడంతోపాటు ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లను సాధించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సాంస్కృతిక యుద్ధం చేస్తున్నదని చెప్పారు. గోరక్ష పేరుతో ఆహారం, చర్మకారులపై లవ్‌జిహాద్ పేరుతో ముస్లింలపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశ్నించకుండా, ప్రతిఘటించకుండా వాటిని నిరోధించలేమని అన్నారు. రైతు ఉద్యమాన్ని అణచివేసేందుకు బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతి భారత సరిహద్దులో యుద్ధం చేస్తున్నట్టుగా వ్యవహరిస్తున్నాదని వ్యాఖ్యానించారు. ప్రజలను శత్రువులుగా చూస్తున్నదని విమర్శించారు. రైతులు, కార్మికులే కాకుండా దళితులు, మైనార్టీలు, మహిళలపై బీజేపీ ప్రభుత్వం అన్ని రకాలుగా దాడులు చేస్తున్నదని అన్నారు. సంఘ్‌పరివార్ శక్తుల ఆగడాలను ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రైతాంగ ఉద్యమానికి అండగా నిలబడిన అన్ని వర్గాల ప్రజలంతా దళితులు, మైనార్టీలు చేసే పోరాటాలకు మద్దతుగా ఉండాలన్నారు. మనువాద హిందూత్వ సంస్కృతిని, కార్పొరేట్ల ఆర్థిక సహకారాన్ని ఎదిరించాలని కోరారు.

ప్రతిఘటించే చైతన్యం పెరగాలి : స్కైలాబ్‌బాబు

సమాజంలో అన్ని వర్గాల ప్రజల్లోనూ ప్రతిఘటించే చైతన్యం పెరగాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు. ప్రశ్నించే వారిని, ప్రజాస్వామిక శక్తులను అణచివేస్తున్న బీజేపీ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. పల్లెలు పచ్చగా ఉండాలన్నా, ప్రజాస్వామ్యయుతంగా విలసిల్లాలన్నా బీజేపీ విస్తరించకుండా చూడా లన్నారు. కులవివక్ష, అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా జరిగే ఉద్యమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అప్పుడే సమాజంలో అసమానతలు తొలగి పోతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ విన యకుమార్ సమన్వయకర్తగా వ్యవహ రించారు.

భూమి మింగిండ్రు.. బతుకాగంజేసిండ్రు..!

నవతెలంగాణ-హుస్నాబాద్‌టౌన్

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో నిర్మిస్తున్న గౌరవెల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన ఎందరో రైతులు పన్నెండేండ్లుగా పరిహారం కోసం కాళ్లరిగేలా తిరుగుతూనే ఉన్నారు. ఇదే కోవలో గౌరవెల్లికి చెందిన సున్నపు శారద తనకున్న 2.5 ఎకరాల భూమిని కోల్పోయింది. పరిహారం కోసం ఏండ్లుగా ఎదురుచూసింది. రాకపోవడంతో గురువారం పెట్రోల్, పాయిజన్ సీసాలు పట్టుకొని అక్కన్నపేట తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆమె.. అధికారుల ఎదుటే ఆవేదన చెప్పుకుంటూ ఆత్మహత్య చేసుకోబోయింది. ఒంటిపై పెట్రోల్ పోసుకోబోతుండగా పోలీసులు అడ్డుకున్నారు. శారద భర్త కొమురయ్య కొన్నేండ్ల కిందట అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. దాంతో ఆమె ఇద్దరు పిల్లలు అఖిల, అర్చన పెద్దదిక్కును కోల్పోయారు.

ఉన్న రెండెకరాల భూమి గౌరవెల్లి ప్రాజెక్టులో మునిగిపోయింది. అందులో సగం భూమికే సర్కారు పరిహారం ఇచ్చింది. ఆ డబ్బులు అప్పులకే సరిపోయాయి. తిండికి ఇబ్బంది ఎదురు కావడంతో శారద హుస్నాబాద్‌లోని ఓ సా మిల్లులో పనికి కుదిరింది. కూలి చేసుకుంటూ పొట్టపోసుకుంటూ ఇద్దరు ఆడపిల్లలను చదివించుకుంటోంది. పిల్లల పెండ్లిండ్లు ఎలా చేయాలా అని మనోవేదనకు గురవుతోంది. ఆమె బాధను చూసిన కొందరు పెద్దబిడ్డ పెండ్లి కోసం అప్పు ఇవ్వడంతో కొద్దినెలల కిందటే పెండ్లి చేసింది. తనకు రావాల్సిన పరిహారం వస్తే.. అప్పు తీర్చడంతోపాటు మరో బిడ్డ పెండ్లి చేయాలనుకుంది. పరిహారం కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగింది. అయినా వారు స్పందించకపోవడంతో కొద్దిరోజుల కిందట హుస్నాబాద్ ఆర్డీవో జయచంద్రారెడ్డిని కలిసి తన గోడు వెల్లబోసుకుంది. ఆయన రికార్డులు చూసి, వేరేటోళ్లు పైసలు తీసుకున్నరని చెప్పి వాళ్లకు నోటీసులు పంపించారు. మూన్నెళ్లు గడిసినా ఏం చెప్పడం లేదని నెలరోజుల కింద మళ్లీ ఆర్డీవోను కలిసింది. ఆయన ఏం పట్టించుకోకుండా వెళ్లిపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయింది. దాంతో శారద గురువారం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చింది. తహసీల్దార్ వేణుగోపాల్‌రావును కలిసి మరోసారి తనకు రావాల్సిన పరిహారం గురించి అడిగింది. దీనిపై విచారణ జరుపుతున్నామని, కొద్ది రోజులు ఆగాలని ఆయన చెప్పారు.

'ఇంకా ఎన్నిరోజులు తిరగాలని, ఇగ నేను సచ్చిపోతాను.' అంటూ ఏడుస్తూ ఆమె తన వెంట తెచ్చుకున్న పెట్రోల్, పాయిజన్ బాటిళ్లను బయటకు తీసింది. దాంతో తహసీల్దార్‌తో పాటు అక్కడే ఉన్న డిప్యూటీ తహసీల్దార్ రాము, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేందర్, కార్యాలయానికి వచ్చిన పలువురు ఆమెను వారించారు. భూమి తీసుకొని ఏండ్లు గడుస్తున్నా ఇంకెప్పుడు డబ్బులు ఇస్తారని శారదతో పాటు వచ్చిన ఆమె సోదరుడు తిరుపతి అధికారులను నిలదీశాడు. తహసీల్దార్ వేణుగోపాల్ రావు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఏఎస్ఐ మణెమ్మ సిబ్బందితో వచ్చి అడ్డుకున్నారు. ఇరవై రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని తహసీల్దార్ వేణుగోపాల్‌రావు సముదాయించడంతో వెనుదిరిగింది.

మహిళా రైతులపై దాడి

నవతెలంగాణ - అమరచింత

వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని నాగల్‌కడ్మూర్‌లో పెత్తందార్లు, గ్రామ సర్పంచ్ భర్త కలిసి అధికార బలంతో ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ రైతులపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. పోలీసులు కూడా వారికి అండగా ఉండటంతో వారి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండాపోయింది. రైతులను భయపెట్టి భూములను కబ్జా చేయడమే కాకుండా వారిని గ్రామ బహిష్కరణ చేసిన పెత్తందార్లు.. రైతుల భార్యలపైనా దాడి చేశారు. తమకు వ్యతిరేకంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైటాయించి ఫిర్యాదు చేస్తారా అంటూ వెంకటమ్మ అనే మహిళపై దాడి చేయించి "మీ భర్తలు ఊర్లోకొస్తే చంపేస్తాం' అంటూ బెదిరించారు. దాంతో బాధిత రైతులు బంధువుల ఊర్లో తలదాచుకున్నారు. వారు గురువారం పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఊరిలో ప్రాణ భయం ఉందని వడ్డె చిన్న రాములు, బుచ్చన్న, బదేరన్న భయాందోళన వ్యక్తం చేశారు. గ్రామ పెత్తందార్ల నుంచి తమకు రక్షణ కల్పించి, తమ పొలం తమకు దక్కేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. అంతకుముందు ఈ విషయంపై పాత్రికేయులు ఎస్ఐని వివరణ అడిగేందుకు వెళ్లగా, వారిపై చిందులు వేశారు. 'విలేకర్లు స్టేషన్‌కు రావద్దు.. ఇది నా పోలీసు స్టేషన్.. నేను మోనార్కును.. నాతో పెట్టుకోవద్దు' అంటూ హెచ్చరించారు. తమతోనే ఇలా వ్యవహరిస్తే.. ఇక ప్రజలతో ఎలా ఉంటారని ప్రశ్నించగా.. మరింత ఆక్రోశం వెళ్లగక్కారు.

పంటల కొనుగోలు ఐకేపీ సెంటర్లతోనే సాధ్యం

వ్యవసాయాన్ని విస్మరిస్తే దేశానికి ఇబ్బందులు :ఈటల

నవతెలంగాణ - ఇల్లందకుంట

"పంటల కొనుగోలు ఐకేపీ సెంటర్లతోనే సాధ్యం.. రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనే స్తోమత వ్యాపారుల వద్ద లేదు. ఐకేపీ సెంటర్‌లో ధాన్యం కొంటేనే మహిళలకూ ఉపాధి దొరుకుతుంది. రైతులు ఇప్పుడిప్పుడే అన్నం తింటున్నారు. కానీ, కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలతో ప్రమాదం పొంచి ఉంది. రైతులను మళ్లీ అభద్రతలోకి నెడుతున్నారు.." అని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు.గురువారం కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని మల్యాలలో నిర్వహించిన రైతు వేదిక ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడారు.

ధాన్యం కేంద్రాలను ఎత్తేస్తమని చెప్పలే!

- ఎఫ్‌సీఐ నేరుగా కొంటే ఓకే : మంత్రి నిరంజన్

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎత్తేస్తమని ఎక్కడా చెప్పలే! అదనంగా ఏర్పాటు చేసిన వాటినే మూసేస్తామని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు.'ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండాల్సిందే! ఎక్కడికని వెళ్లి రైతులు పంటను అమ్ముకుంటారు. పార్టీ ఉన్నా..లేకున్నా..నేను రైతు పక్షపాతినే' అంటూ రెండ్రోజుల కిందట మంత్రి ఈటల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో వ్యవసాయ శాఖ మంత్రి మరోలా మాట్లాడారు.రైతువేదికల ప్రారంభోత్సవాల్లో భాగంగా గురువారం కరీంనగర్ జిల్లాలో మాట్లాడారు.

MANOR ESTATES AND INDUSTRIES LIMITED
Regd. Office: S No. 321, Kallakal Village, Toopran Mandal, Medak District, Telangana 502336
CIN: L45400TG1992PLC014389
Ph: 88976 42711
E-mail: meilmedak@gmail.com
Website: www.meilmedak.in
GSTIN: 36AABCK2979A1ZO

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) 2015 యొక్క రెగ్యులేషన్ 47 అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 31 డిసెంబర్, 2020తో ముగిసిన త్రైమాసిక కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు మరియు ఆమోదించుటకుగాను, శుక్రవారం, 12 ఫిబ్రవరి, 2021న మ॥ 1 గం.లకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును. ఈ నోటీసు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ పై కూడా ఉంచబడినది.

ధన్యవాదాలు,
For Manor Estates and Industries Limited
సం/-
ప్రదేశం: మెదక్ — మన్సి ఆనంద్
తేది: 04.02.2021 — కంపెనీ సెక్రటరీ

SURYAAMBA SPINNING MILLS LIMITED
CIN: L18100TG2007PLC053831
Reg. office: 1st Floor, Suryatowers, 105, S P Road, Secunderabad TG 500 003
Corporate Office: A-101, Kanha Apartment, 128, Chhaoni, Katol Road, Nagpur 440 013, MH.
Tel. No.: 040 27813360, 7720001376 E-mail: samba.ngp@gmail.com, Website: www.suryaamba.com

ప్రకటన

సెబీ (ఎల్‌ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 29 & 33 తో చదువగల రెగ్యులేషన్ 47ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 31 డిసెంబర్, 2020తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలవ్యవధి కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు మరియు ఆమోదించుటకుగాను సంబంధించి కంపెనీ యొక్క కార్పొరేట్ ఆఫీసు: 2-101, కాన్హ అపార్టుమెంట్, 128, ఛావొని, కటోల్ రోడ్, నాగపూర్-440013 (ఎం.హెచ్) వద్ద శనివారం, 13 ఫిబ్రవరి, 2021న కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.
సదరు నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.suryaamba.com మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ లిమిటెడ్) వెబ్‌సైట్: www.bseindia.com పై కూడాను అందుబాటులో ఉంటుంది.

For SURYAAMBA SPINNING MILLS LIMITED
సం/-
తేది: 04-02-2021 — వీరేందర్ కుమార్ అగర్వాల్
ప్రదేశం: సికింద్రాబాద్ — మేనేజింగ్ డైరెక్టర్ (డిఐఎన్:00013314)

KABSONS INDUSTRIES LIMITED
Madhuw Vihar, 2nd Floor, Plot No.17, H.No.8-2-293/82/C/17, Jubilee Hills, Road No.7, Hyderabad – 500033 (TS), India
Tel: 040-23554970, E-mail: operationslpg@gmail.com
Website: www.kabsonsindustrieslimited.com
Grievance redressal division Email: kilshareholders@gmail.com
CIN No.: L23209TG1993PLC014458

NOTICE

Notice is hereby given pursuant to Regulation 29 read with Regulation 47 and other applicable Regulations of SEBI (LODR) Regulations, 2015, that a meeting of the Board of Directors of the Company will be held on Friday, the 12th day of February, 2021 at 4.00 p.m. at the Registered Office of the Company inter alia, to consider, approve and take on record the un-audited Financial Results of the company for the 3rd quarter ended 31st December, 2020.
In regard to the above, Trading Window remain closed from 1st January, 2021 to 14th February, 2021 (both days inclusive) for all the designated employees.
The intimation send to Stock Exchanges is available at the website of the Company www.kabsonsindustrieslimited.com and on the website of the www.bseindia.com where the shares of the company are listed.

For Kabsons Industries Limited
Sd/-
Place: Hyderabad — (Naragaju Musinam)
Date: 04.02.2021 — Company Secretary cum Compliance officer

కెనరా బ్యాంక్ Canara Bank — ముక్రంజాహి రోడ్ బ్రాంచ్, హైదరాబాద్

అనుబంధం-10
స్వాధీనతా ప్రకటన (సెక్షన్ 13(4)) (స్థిరాస్తి కొరకు)

ఎవైతే, క్రింది సంతకందారు కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 24 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని తేది: 11.03.2020నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత: శ్రీ సయ్యద్ అష్గర్ అహ్మద్ వారిని సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు రూ.4,41,122.78 (రూపాయలు నాలుగు లక్షల నలభైఒకవేల ఒక వంద ఇరవై రెండు మరియు డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే)లను చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వసాధారణ ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు రూల్స్ యొక్క రూల్ 8& 9తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద ఆతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన అస్తిని 04 ఫిబ్రవరి, 2021న స్వాధీనంచేసుకున్నారు.
రుణగ్రహీత మరియు సర్వసాధారణంలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, అస్తితో ఏవేని లావాదేవీలు జరుపరాదని మరియు అస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, కెనరా బ్యాంక్, ముక్రంజాహీ రోడ్ బ్రాంచ్ వారికి రూ.4,95,743.93 మరియు దానిపై వడ్డీని చెల్లించుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13(8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధ వహించవలసిందిగా కోరబడుచున్నది.
స్థిరాస్తి యొక్క వివరణ: రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా రాజేంద్రనగర్ మరియు జిల్లా రంగారెడ్డిలోని సర్వే నెం./సీలీ లేదా టౌన్ సర్వే నెం./బ్లాక్ నెం. 134/20లోని ఎంసిహెచ్ నెం. 8-13/61/3, నేమ్ రెసిడెన్సీ, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం./ఫ్లాట్ నెం.& 001 కలిగియున్న అస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: కారిడార్, పడమర: పార్కింగ్ స్పేస్.
తేది: 04-02-2021, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ahlada Ahlada Engineers Limited
Engineering a better tomorrow
CIN: L24239TG2005PLC047102
Registered and Corporate Office: Door No.4-56, Sy.No.62/1/A &67, Tech Mahindra Road, Bahadurpally, Quthbullapur Mandal, Rangareddy Dist, Hyderabad, Telangana- 500 043,
E-mail: kodanda.cs@ahlada.com; website: www.ahlada.com

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదువగల రెగ్యులేషన్ 29ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా 31 డిసెంబర్, 2020తో ముగిసిన త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను మరియు రైర్యువేచే అనుమతించినట్టుగా ఏదేని ఇతర వ్యాపారం పరిగణించుటకు శనివారం, 13 ఫిబ్రవరి, 2020న కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.
నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.ahlada.com పై మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్: www.nseindia.com పై కూడా లభించును.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For Ahlada Engineers Limited
సం/-
ప్రదేశం: హైదరాబాద్ — పి.కోదండ రాడిమిరెడ్డి
తేది: 04-02-2021 — కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్

RAMKY INFRASTRUCTURE LIMITED
CIN: L74210TG1994PLC017356
Regd. Office: Ramky Grandiose, 15th Floor, Sy No. 136/2 & 4, Gachibowli, Hyderabad-32.
Email: secr@ramky.com
www.ramkyinfrastructure.com

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదువబడే రెగ్యులేషన్ 29ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 31 డిసెంబర్, 2020తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు మరియు ఆమోదించుటకుగాను (స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్) ఆమోదించుటకు శుక్రవారం, 12 ఫిబ్రవరి, 2021న రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును. తదుపరి, తదుపరి, నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.ramkyinfrastructure.com మరియు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ అనగా NSE & BSE పై కూడా అందుబాటులో ఉంటుంది.

For Ramky Infrastructure Limited
సం/-
అజ్జమ్ ఉపేంద్రాచారి
ప్రదేశం: హైదరాబాద్ — కంపెనీ సెక్రటరీ
తేది: 04.02.2021 — M.No.:50879

TECHNVISION VENTURES LIMITED
Reg. Office: 1486 (12-13-522), Lane No. 13, Street No. 14, Tarnaka, Secunderabad-500 017.

బోర్డు సమావేశపు ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన 31.12.2020తో ముగిసిన మూడవ త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు, ఆమోదించుటకు మరియు ఆమోదించుటకు సంబంధించి కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద శుక్రవారం, 12 ఫిబ్రవరి, 2021న మ.3.30గం.లకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును. కంపనీ యొక్క ఈక్విటీ షేరులలో లావాదేవీల కొరకు ట్రేడింగ్ విండో 01 జనవరి, 2021 నుండి మూసివున్నది మరియు స్టాక్ ఎక్స్ఛేంజీకు సదరు ఆర్థిక ఫలితాల ప్రకటన నుండి 48 గంటల వరకు తెరిచిఉండును.
ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 04-02-2021

For Technvision Ventures Limited
సం/- (దిడ్డిగ సంతోష్ కుమార్)
కంపెనీ సెక్రటరీ

MADHUCON PROJECTS LIMITED
CIN: L74210TG1990PLC011114
Regd.office: 1-7-70, Jublipura, Khammam-507003, Telangana.
E-Mail: corporate@madhucon.com
Website: www.madhucon.com

NOTICE

Notice is hereby given in pursuant to Regulation 33 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, 591st Meeting of Board of Directors of the Company is scheduled to be held on **Friday, the 12th day of February, 2021 at 04:00 P.M.** at Corporate office of the Company at Madhucon House, Road No.36, Jubilee Hills Hyderabad-500033 to consider and approve the Un-Audited Standalone and Consolidated Financial Results of the Company for the 3rd quarter ended 31st December, 2020.

For Madhucon Projects Limited
Sd/-
Company Secretary & Compliance Officer
Dated : 04-02-2021
Place : Hyderabad

Stampede

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదువబడే రెగ్యులేషన్ 29ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, డిసెంబర్ 31, 2020తో ముగిసిన త్రైమాసిక కొరకు కంపెనీ యొక్క పరిమిత సమీక్ష నివేదికతోపాటు ఆడ